జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
గురువారం 8, జనవరి 2026
www.prajajyothinews.com
పేజీలు :10

# ప్రయాణికులకు తీపికబురు
# సంక్రాంతికి 8 ప్రత్యేక రైళ్లు

## హైదరాబాద్‌ఉసిర్పూర్ కాగజ్నగర్ మధ్య ప్రత్యేక రైళ్లు

**సికింద్రాబాద్/ బోయిన్ పల్లి, జనవరి 7. (ప్రజా జ్యోతి) :** సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. ప్రయాణికుల సౌకర్యార్థం హైదరాబాద్ ఉ సిర్పూర్ కాగజ్నగర్, హైదరాబాద్ ఉ విజయవాడ మార్గాల్లో మొత్తం 8 అదనపు ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్ నుంచి సిర్పూర్ కాగజ్నగర్‌కు ట్రైన్ నెంబర్ 07469ను జనవరి 9, 10 తేదీల్లో ఎ






# రోడ్డు భద్రతా ప్రమాణాలను
# ప్రతి ఒక్కరు పాటించాలి

- రాజేంద్రనగర్ కోర్టు అదనపు సెషన్స్ జడ్జి ఆంజనేయులు
- రాజేంద్రనగర్ కోర్టు ముందు జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు
- పాల్గొన్న అదనపు సెషన్స్ జడ్జి ఆంజనేయులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది

రాజేంద్రనగర్, జనవరి 07 (ప్రజా జ్యోతి) రోడ్డు భద్రత ప్రమాణాలు ప్రతి ఒక్కరు పాటించాలని రాజేంద్రనగర్ కోర్టు సెషన్స్ జడ్జి ఆంజనేయులు అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా బుధవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ కోర్టు భవనముల సముదాయంలో జరిగాయి ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ కోర్టు సెషన్స్ జడ్జి ఆంజనేయులు పాల్గొని మాట్లాడారు. ద్విచక్ర వాహనాలు నడిపే అందరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించుకొని వెళ్లాలి, కార్లు నడిపేవారు మరియు అందులో ప్రయాణించే వారు సైతం తమతమ సీటు బెల్ట్ లను ధరించుకొనాలి అన్నారు. జీబ్రా క్రాసింగ్ ఉన్నచోట్ల తమ వాహనాలను నెమ్మదిగా నడిపించారు. మద్యము సేవించి వాహనాలను నడుపవద్దు అన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదన్నారు. అంబులెన్స్ లకు తగిన దారి ఇచ్చి వాహనాలు నడ

వివరాల4లో..

# నకిలీ మద్యం అమ్ముతున్న నలుగురు వ్యక్తులను
# అరెస్టు చేసిన ఎక్సైజ్ పోలీసులు

**శేరీలింగంపల్లి,జనవరి 07 (ప్రజాజ్యోతి):** బుధవారం ఉదయం ఆరు గంటల సమయంలో నకిలీ లిక్కర్ తయారు చేసే ముఠాను పక్క సమాచారము తో మాటు వేసి నిందితులను గచ్చిబౌలిలో పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు. ఉదయం ఆరు గంటల సమయంలో పక్క సమాచారంతో గచ్చిబౌలి ఫ్లై ఓవర్ ఇందిరా నగర్ లింగంపల్లి వెళ్లే రోడ్డుపై రూట్



# కంటోన్మెంట్ అభివృద్ధికి ఎంపీ లాడ్స్ నుంచి
# రూ.50 లక్షల నిధులు

వివరాల4లో..



# మోడల్ మార్కెట్లో సర్కిల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయండి

## -సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్



**కుత్బుల్లాపూర్ జనవరి 7(ప్రజా జ్యోతి)** చింతల్ సర్కిల్ కార్యాలయం కోసం ఇబ్బంది పడుతున్న దృష్ట్యా జగద్గిరిగుట్టలోని మోడల్ మార్కెట్లో మొదటి అంతస్తు ఖాళీగా ఉన్నదని కావున దాంట్లో డిప్యూటీ కమిషనర్ సర్కిల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ నేడు సిపిఐ ఆధ్వర్యంలో జోనల్ కమిషనర్ లేనందువల్ల కమిషనర్ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, రాష్ట్ర నాయకులు ఏసురత్నం లు మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు అయినటువంటి సర్కిల్ కార్యాలయాలకు కార్యాలయాలు అందుబాటులో లేకపోవడం బాధాకరమని ప్రభుత్వం అధికారులు,ఉద్యోగులకు కనీస సదుపాయాలు తీర్చకుండా అదరాబాదరగా జోన్లను, సర్కిళ్లను ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నదని, ఇప్పుడు అధికారులు సర్కిల్ కార్యాలయల ఏర్పాటు కోసం బాధపడుతున్నారని చింతల్ సర్కిల్ ను గాంధీనగర్లో ఏర్పాటు చేయడానికి స్థానికులు వ్యతిరేకిస్తున్నటువంటి సందర్భంగా జగద్గిరిగుట్ట మోడల్ మార్కెట్ లోని మొదటి అంతస్తు అన్ని విధాలుగా ఉపయోగపడుతుందని కావున అధికారులు పరిశీలించి సర్కిల్ కార్యాలయాన్ని మోడల్ మార్కెట్లో ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శులు హరినాథ్ రావు, రాములు కోశాధికారి సదానంద్ శాఖ కార్యదర్శిలు సహదేవరెడ్డి,వెంకటేష్, సాయిలు,నరసింహారెడ్డి,చంద్రయ్య,సుంకిరెడ్డి, కృష్ణ, చేతన్,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రంగవల్లులు మహిళల్లో దాగిఉన్న సృజనాత్మకత ను వెలికి తీస్తాయి: గుండె గణేష్ ముదిరాజ్

**శేరిలింగంపల్లి,జనవరి 07 (ప్రజాజ్యోతి):** రంగవల్లులు మహిళల్లో దాగిఉన్న సృజనాత్మకత ను వెలికి తీస్తాయనీ మియాపూర్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ అన్నారు. మన సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలనీ, సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని ముక్త డివిజన్ లోని లక్ష్మ వెంకట నగర్ లో గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మహిళలకు రంగువల్లుల పోటీలు నిర్వహించి అందులో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వి తీయ,తృతీయ మరియు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. సంస్కృతి,సంప్రద ాయా లు నానాటికి కనుమరుగవుతున్నాయనీ,నేటి యువతరంకూడా మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.. ఈ పోటీలలో ప్రథమ బహుమతి శిరీష,ద్వితీయ సత్యదేవి, తృతీయ బహుమతి ప్రసన్న లు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# అవినీతి నిర్మూలనపై నిరంతరం పోరాటం చేయాలి

## మాజీ సిబిఐ జెడీ లక్ష్మనారాయణ

**హైదరాబాద్** అవినీతి నిర్మూలనపై యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ పోరాటం నిరంతరం కొనసాగాలని యూత్ ఫర్ కరప్షన్ ప్రధాన సలహదారులు, సిబిఐ మాజీ జెడీ లక్ష్మనారాయణ అన్నారు. యూత్ ఫర్ యాంటీ కరప్షన్ క్యాలెండర్ బుధవారం తన కార్యాలయం జూబ్లీహిల్స్ లో ఆవిష్కరించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ అవినీతిని ప్రశ్నించడంతో పాటు, నిజాయితీని రక్షంచడం మనపై ఉందన్నారు. సంస్థ చేసే కార్యక్రమాలు, పోరాటం నిరంతరం కొనసాగాలని, అన్ని రంగాల వారిని మన సంస్థలో భాగస్వామ్యులం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ పౌండర్



రాజేంద్ర పల్నాటి, సలహదారులు దన్నపునేని అశోక్, మహిళా ప్రతినిధులు డా. స్రవంతి, రాగి స్వప్న, గీతానంద్, హైదరాబాద్ అధ్యక్షుడు కొన్నె దేవేందర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# మేకల,గొర్ల కాపర్లను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

## -రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్

**తలకొండపల్లి జనవరి07 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలో కులవృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న మేకల,గొర్ల కాపరులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ అన్నారు. తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ బుధవారం ప్రారంభించారు. గ్రామంలో మేకలు,గొర్ల పెంపకందారులకు నట్టల నివారణ మందులు ఉచితంగా పంపిణీ చేసారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..కులవృత్తిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న మేకల,గొర్ల కాపరులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని వారన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం యాదవ్ లకు గొర్రెలను సబ్సిడీ కింద గొర్లను ఇచ్చి కులవృత్తిని నమ్ముకున్న వారికి ప్రోత్సాహం అందించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కుల వృత్తులకు ప్రోత్సాహం అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో అబశ్రీశ్రీ యాదవ సంఘం అధ్యక్షులు కట్టిల యాదయ్య,నాయకులు యాదవ సంఘం పెద్దలు వట్టెల



అంజయ్య,కట్టిల చెన్నయ్య,వట్టెల మల్లయ్య,వట్టెల సురేష్,మదూ,శేఖర్ శ్యామ్,అ-రవింద్,ధీరేష్,శ్రీకాంత్ మరియు యువకులు,గోర్లఅబశ్రీశ్రీ,మేకల పెంపకదారుల ు,గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కిషోర్ రెడ్డి





**కుత్బుల్లాపూర్ జనవరి 7(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 293,294 డివిజన్ లో ఉన్న లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగనూరి కిషోర్ రెడ్డి. ఈ సందర్భంగా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా పెద్ద ఎత్తున సీఎం సహాయ నిధి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోట్ల రూపాయలు అందిస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేద ప్రజలు సంక్షమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. సీఎం సహాయ నిధి అందుకున్న బాధితులు తమ హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్ సాదు యాదవ్ కావలి గణేష్ ఆకుల ప్రేమ్ కుమార్ రచ్చ నాయక్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# ఎంఈ ఎస్ కాంప్లెక్స్ మూడ్ ఫోర్ట్ కార్యాలయం లో ఘనంగా క్యాలెండర్ ఆవిష్కరణ

## ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ



**బోయిన్ పల్లి, జనవరి 7. (ప్రజాజ్యోతి):** ఎంఈఎస్ కాంప్లెక్స్ మూడ్ ఫోర్ట్ ఆధ్వర్యంలో, ఎస్సీఉఎస్టీ అసోసియేషన్ సహకారంతో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమానికి హాజరైన సీడబ్ల్యూ ఆర్మీ, ఎయిర్ ఫోర్స్ అధికారులను కమిటీ సభ్యులు బొకేలు అందించి ఘనంగా సత్కరించారు. అనంతరం అతిథులు, సభ్యులు, కార్యకర్తల కోసం మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీఉఎస్టీ అసోసియేషన్ అధ్యక్షుడు యాదగిరి, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ తిరుమలరావు, జనరల్ సెక్రటరీ ఉమా మహేష్, అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ రాజ్ కుమార్, కోశాధికారి విజయ్ కుమార్, అడ్వైజర్లు నారాయణ, సత్యనారాయణ పాల్గొన్నారు. అలాగే వర్కింగ్ ప్రెసిడెంట్ రవి, కార్తీక్ కిరణ్, లక్ష్మణ్, హరికృష్ణ, సునీల్ కుమార్ తో పాటు మహిళలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# క్రీడలకు తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పెద్ద పీట

## -కాంగ్రెస్ నాయకులు మారబోయిన అనిల్ కుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి, జనవరి 07 (ప్రజాజ్యోతి):** జాతీయ 26వ ఎస్ క్యూ ఏ వై ఛాంపియన్స్ గచ్చిబౌలి లోని బాలయోగి క్రీడా స్టేడియంలో అట్టహాసంగా ప్రారంభం అయిన సందర్భంగా తెలంగాణ ఎస్ క్యూ ఏ వై అసోసియేషన్ వారు ఏజీఎస్ ఆఫ్ ఎస్ క్యూ ఏ వై ఫెడ్రేషన్ ఆఫ్ ఇండియా తో కలిసి ఏర్పాటు చేసిన క్రీడా పోటీల్లో బాల బాలికలు వివిధ రాష్ట్రాల నుంచి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ విచ్చేసి విజేతలకు బహుమతులు అందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీట వేసి అవసరమైన ప్రతి అంశంలో కూడా అండగా ఉంటూ ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమలో టీపీసీసీ కార్యదర్శి సామ్యూల్ కార్తిక్, యువజన నాయకులు మహేందర్, మహేష్, వినోద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జగద్గిరిగుట్టలో గంజాయి గ్యాంగ్ అరెస్ట్ సుబ్బారావు, అమర్ రిమాండ్‌కు తరలింపు, 1.3 కిలోల గంజాయి స్వాధీనం



**కుత్బుల్లాపూర్ జనవరి 7(ప్రజా జ్యోతి)** జగద్గిరిగుట్టలో గంజాయి అమ్ముతున్న సుబ్బారావు, అమర్ అనే వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళితే జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధి శిరిడీ హిల్స్ ప్రాంతంలో నివసించే సుబ్బారావు అనే వ్యక్తి మహారాష్ట్ర రాయగడ్ అనే ప్రాంతం నుండి గంజాయి తరలిస్తూ జగద్గురుట పైన ఉన్న చుట్టుపక్కల బస్తీలకు అనగా షిరిడిల్స్, రాజీవ్ గృహకల్ప, కోన మహాలక్ష్మి నగర్ తులసి నగర్ ఆల్విన్ కాలనీ వెంకటేశ్వర్ నగర్ జగద్గిరి నగర్ శ్రీనివాస్ నగర్ గాజులరామారం చుట్టుపక్కల బస్తీలకు అమ్ముతున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు సుబ్బారావు, అమర్ అనే వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు సమాచారం. గంజాయి అమ్ముతున్న సుబ్బారావు నుండి 1.3 గంజాయి స్వాధీనం చేసుకొని రిమాండ్కు తరలించారు.

## శీతాకాలంలో చిగుళ్ల ఆరోగ్యం పట్ల అప్రమత్తత అవసరం

### -పబ్లిక్ హెల్త్ డెంటిస్ట్రీ ప్రొఫెసర్ డాక్టర్ సోనియా దత్తా



**హైదరాబాద్, జనవరి 07 (ప్రజా జ్యోతి):** శీతాకాలంలో చిగుళ్ల ఆరోగ్యం పట్ల అప్రమత్తత అత్యంత అవసరం అని పబ్లిక్ హెల్త్ డెంటిస్ట్రీ ప్రొఫెసర్, ఎండీఎస్, పీహెచ్డీ డాక్టర్ సోనియా దత్తా బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. శీతాకాలం నోటి సున్నితత్వం పెరుగుతుంది, శ్వాస పొడిగా అనిపిస్తుంది, చిగుళ్ళు మరింత చికాకు పడతాయని అన్నారు. వేడి, చల్లని పానియాలు తాగినప్పుడు చిగుళ్ళమీద ప్రభావం పడుతుందన్నారు. నోరు పొడిబారడం, ఇండోర్ హీటర్లు, తక్కువ తేమ, సాధారణం కంటే తక్కువ నీరు త్రాగడం అన్నీ లాలాజలాన్ని తగ్గిస్తాయని అన్నారు. లాలాజలం ఆమ్లాలను తటస్థీకరిస్తుందని, బ్యాక్టీరియా పెరిగి నోటి దుర్వాసనకు దారి తీస్తుందన్నారు. తద్వారా తేలికపాటి వాపు లేదా రక్తస్రావం ఎక్కువగా కనిపిస్తుందన్నారు. ఆరోగ్యకరమైన చిగుళ్లు, బలమైన ఎనామెల్ కోసం ఐడిఎ ముద్ర ఆమోదాన్ని కలిగి ఉన్న డాబర్ రెడ్ వంటి ఆయుర్వేద టూత్‌పేస్ట్‌ను ఎంచుకోవడం ద్వారా చిగుళ్ల వ్యాధిని దూరం చేయవచ్చని సూచించారు.

# కంటోన్మెంట్ అభివృద్ధికి ఎంపీ లాడ్స్ నుంచి రూ.50 లక్షల నిధులు

## కంటోన్మెంట్ ప్రజలకు శుభవార్త తెలిపిన ఎంపీ ఈటల రాజేందర్





**బోయిన్‌పల్లి, జనవరి 7 (ప్రజాజ్యోతి):** మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కంటోన్మెంట్ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాల అమలుకు ఎంపీ లాడ్స్ నిధుల కింద ఎల్.ఆర్.59 / ఎంపీ లాడ్స్ఉ2026 ద్వారా రూ.50 లక్షలు మంజూరు చేశారు. ఈ నిధుల కేటాయింపుతో కంటోన్మెంట్‌లో కీలక మౌలిక సదుపాయాల అభివృద్ధికి మార్గం సుగమమైంది. ఈ నిధుల మంజూరుకు కృషి చేసిన కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్, పార్లమెంట్ కోఉకన్వీనర్ జె.వి. నర్సింగ్ రావు, కన్వీనర్ విజయానంద, మహంకాళి జిల్లా ఉపాధ్యక్షులు బి.ఎన్. శ్రీనివాస్, కంటోన్మెంట్ బీజేపీ సీనియర్ నాయకులు శంకర్, బీజేపీ వార్డు అధ్యక్షులు బుధవారం తదితరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా కంటోన్మెంట్ బోర్డు పరిధిలో నూతనంగా నాలుగు బోర్వెల్స్ ఏర్పాటు చేయడానికి కూడా ప్రతిపాదనలు సమర్పించినట్లు వెల్లడించారు. ఇక కంటోన్మెంట్ బోర్డుకు కేంద్ర రక్షణ శాఖ నుంచి రావాల్సిన సుమారు రూ.100 కోట్ల సర్వీస్ బకాయిలు తక్షణమే మంజూరు చేయాలని ఎంపీ ఈటల రాజేందర్, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్తో పాటు రక్షణ శాఖ జాయింట్ సెక్రటరీ రాకేష్ మిట్టల్ను కలిసి విజ్ఞప్తి చేశారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తూ, అతి త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ నిధుల విడుదలకు నిరంతరం కృషి చేసిన స్థానిక ఎంపీ ఈటల రాజేందర్‌కు కంటోన్మెంట్ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**ఎంపీ లాడ్స్ ద్వారా మంజూరైన పనులు:**

. దళిత కమ్యూనిటీ హాల్ పునర్నిర్మాణం ఉవార్డు నెం. 2, రసూల్‌పురా, కంటోన్మెంట్ (శిథిలావస్థలో ఉన్న హాల్)

అంచనా వ్యయం: రూ. 20 లక్షలు

. జి.ఎం. అంజయ్య మెమోరియల్ స్మశానవాటికలో దహన వేదికల నిర్మాణం వార్డు నెం. 1, తిరుమలగిరిఉతోకట్ట, కంటోన్మెంట్ అంచనా వ్యయం: రూ. 15 లక్షలు

.హిందూ స్మశానవాటికలో దహన వేదికల నిర్మాణం వార్డునెం. 1,తిరుమలగిరిఉతోకట్ట, కంటోన్మెంట్ అంచనా వ్యయం: రూ. 5 లక్షలు. యోగ కేంద్రంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణంఉవార్డు నెం. 1, పాత ఎయిర్‌పోర్ట్ రోడ్, న్యూ బోయిన్‌పల్లి, కంటోన్మెంట్అంచనా వ్యయం: రూ. 10 లక్షలుఈ పనులను తక్షణమే పరిగణలోకి తీసుకొని ప్రారంభించాలని సంబంధిత అధికారులను కోరినట్లు తెలిపారు.

# మున్సిపాలిటి ఎన్నికల్లో కమలం గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

## - బిజెపి జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్



**చేవెళ్ల జనవరి07(ప్రజా జ్యోతి):** రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో బుధవారం మున్సిపల్ కేంద్రంలో వీరయ్య ఫంక్షన్ హాల్లో మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ... మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల బెదిరింపులకు ఎవరు భయపడాల్సిన అవసరం లేదని, కార్యకర్తలపై కేసులు పెడితే కొట్లాడే దమ్ము, ధైర్యం బీజేపీకి ఉందని తెలిపారు. భవిష్యత్ తరాలకు మంచి అభివృద్ధి అందించాలంటే బీజేపీ నాయకులు అన్ని స్థానాల్లో పోటీచేసి సత్తా చాటాలని సూచించారు. మున్సిపాలిటీ స్థానాల్లో ఎవరికి ఎక్కడ టైట్లు ఇచ్చిన అందరూ కలిసికట్టుగా పనిచేసి విజయమే లక్ష్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం మాట్లాడుతూ... చేవెళ్ల నియోజకవర్గంలోని చేవెళ్ల, శంకర్ పల్లి, మొయినాబాద్ మున్సిపాలిటీ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంటుందని పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో బీజేపీ బలంగా ఉందని, అన్ని మున్సిపాలిటీ స్థానాల్లో బీజేపీ కార్యకర్తలు పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మున్సిపాలిటీ స్థాయిలో బీజేపీకి ఓట్లు వేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ప్రధాని నరేంద్ర మోడీ పథకాలకు ఆకర్షితులైన ప్రజలు బీజేపీపై మొగ్గు చూపుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు కంజర్ల ప్రకాష్, బీజేపీ మాజీ మండల అధ్యక్షులు దేవర పాండురంగారెడ్డి, బీజేపీ నాయకులు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి, మండల అధ్యక్షులు శ్రీకాంత్, జిల్లా నాయకులు కుంచం శ్రీనివాస్, మొర నర్సింహ రెడ్డి, సామ మాణిక్య రెడ్డి, ఆంజనేయులు గౌడ్, జి.వెంకట్ రెడ్డి, నాయకులు శర్వలింగం, కుమార్ గౌడ్ కృష్ణ గౌడ్, జయశంకర్ గౌడ్, పలుగుట్ట బాలయ్య, కేశపల్లి వెంకట్ రామిరెడ్డి, సామ కృష్ణారెడ్డి, మల్లేష్, ఇంద్రసేనారెడ్డి బాల్ రెడ్డి, అల్లాడ శ్రీనివాస్ రెడ్డి, పత్తి సత్యనారాయణ, అశోక్ చందు శ్రీనివాస్ రెడ్డి, మహేందర్, గణేష్ వెంకటేష్, కృష్ణ, కృష్ణమోహన్, శ్రీనివాస్, బాల్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, జయసింహ రెడ్డి, విఠల్ రెడ్డి, చీర శ్రీనివాస్, దయాకర్, పెద్దోళ్ల కృష్ణ, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీరప్ప స్వామి దేవాలయ నూతన నిర్మాణానికి రూ.10,000 విరాళం

**బోయిన్‌పల్లి, జనవరి 7.( ప్రజా జ్యోతి) :** సిద్దిపేట్ జిల్లా అక్కన్నపేట్ మండలం నందారం గ్రామంలో శ్రీ బీరప్ప స్వామి దేవాలయ నూతన నిర్మాణానికి ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తనయుడు, యువ నాయకుడు ముద్దం మల్లికార్జున్ యాదవ్ దేవాలయ కమిటీ సభ్యులకు రూ. 10,000/– విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ దేవాలయాల అభివృద్ధి సమాజ ఐక్యతకు దోహదపడుతుందని, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తమ కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పోచయ్య, బుర్ర యాదగిరి, నందారం గ్రామ కమిటీ సభ్యులు కొమురయ్య, ఐలయ్య, జి. ఐలయ్య, సిద్దయ్య, రాజయ్య, చంద్రయ్యతో పాటు ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు. విరాళం అందించినందుకు కమిటీ సభ్యులు ముద్దం మల్లికార్జున్ యాదవ్ కి కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రియురాలు ఆత్మహత్య చేసుకోవడంతో మనస్థాపంతో ప్రియుడు ఆత్మహత్య

**- రెండు కుటుంబాల్లో తీరని శోకం మిగిల్చిన ప్రేమికులు**

**- హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న విషాద సంఘటన**



**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 07(ప్రజాజ్యోతి)** అన్ని జన్మలలోకెల్లా మానవ జన్మ గొప్పదని ఎంతో పుణ్యం చేసుకుంటే గాని మానవ జన్మ లభించదని పెద్దలు చెబుతుంటారు. జీవితంలో కష్టసుఖాలు నాణానికి ఇరువైపులా బొమ్మ బొరుసు లాంటివి. విజయం సాధించినప్పుడు పొంగిపోకుండా ఓటమిపాలైనప్పుడు కృంగిపోకుండా ముందుకు సాగిపోవడమే మానవ జన్మ కు సార్ధకత. క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయాలతో వారి కుటుంబ సభ్యులకు తీరని బాధను మిగిల్చి వెళ్లడమే అవుతుంది. ఈ కోవకు చెందిన సంఘటనే హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన సిద్ధగౌని యాదయ్య వృత్తిరీత్యా కూలి, అతని కుమారుడు సిద్ధగోని మహేష్ (21) ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. వీరి బంధువుల అమ్మాయి అయినా పూజ ఒకరినొకరు ప్రేమించుకుంటున్నారు. త్వరలోనే పెళ్లి చేసుకోవాలని ఆలోచనలో ఉన్నారు. ఈ క్రమంలో విధి వీరి జీవితాలతో చెలగాటం ఆడుకుంది. ఈనెల 6న బుధవారం పూజ ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. తాను మనసారా ప్రేమించి పెళ్లి చేసుకుందామనుకున్నా తన ప్రియురాలు ఆత్మహత్య చేసుకోవడంతో తీవ్ర మనస్థాపానికి గురైన సిద్ధగొని మహేష్ తన ప్రియురాలు తనను విడిపోయాక ఇక తను కూడా భూమిపై జీవించడం వృధా అనుకున్నాడేమో, హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలోని జన చైతన్య వెంచర్ లో ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకోవడంతో తీవ్ర గాయాల పాలై ప్రాణాలు విడిచాడు. హయత్ నగర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలను సేకరించారు. సిద్ధగొని యాదయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ తెలిపారు.

# జర్నలిస్టుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**- టిడబ్ల్యూజేఎఫ్ జాతీయ కమిటీ సభ్యులు బి. దేవేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు కలాల్ సుదర్శన్ గౌడ్**



**రాజేంద్రనగర్, జనవరి 07 (ప్రజా జ్యోతి)** తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టిడబ్ల్యూజేఎఫ్ జాతీయ కమిటీ సభ్యులు బి. దేవేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు కళాల్ సుదర్శన్ గౌడ్ అన్నారు. టిడబ్ల్యూజేఎఫ్ రాజేంద్రనగర్ నియోజకవర్గస్థాయి సమావేశం శంషాబాద్ మండలంలోని నర్కూడ గ్రామ పరిధిలో నియోజకవర్గం యూనియన్ అధ్యక్షులు అలమనేటి గోపాల్ అధ్యక్షతన జరిగింది. గత మూడు నెలలుగా చేపట్టిన కార్యక్రమాలు నివేదికను కార్యదర్శి ఇ. బుచ్చన్న ప్రవేశ పెట్టారు. గత కార్యక్రమాలను సమీక్షించి చర్చించిన తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయినప్పటికీ జర్నలిస్టులకు చేసింది ఏమీ లేదని తెలిపారు. గత ప్రభుత్వం లాగానే కొత్త ప్రభుత్వం కూడా జర్నలిస్టులను పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత రెండేళ్లుగా జర్నలిస్టులకు కొత్త అక్రి డిటేషన్ కార్డులు ఇవ్వకుండా స్టిక్కర్ వేసి కాలయాపన చేస్తున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జర్నలిస్టులకు అనేక హామీలు ఇచ్చారని వాటిని జర్నలిస్టులు నమ్మి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రావడానికి కృషి చేశారని తెలిపారు. కానీ అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి జర్నలిస్టుల సమస్యలు గాలికి వదిలేసారని విమర్శించారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం వెంటనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అర్హులైన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు , ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రయివేటు పాఠశాలలో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలన్నారు. లేదంటే యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు మెతుకుల శ్రీనివాస్,యునియన్ నాయకులు ఏ. భానుమూర్తి, పి. నర్సింహా యాదవ్, పి. యాదగిరి, కోళ్ల యాదయ్య, ఆర్. జ్ఞానేశ్వర్ , మద్దూరి శ్రీనివాస్ . సతీష్ బాబు, విజయ్, మంచర్ల రవీందర్, సుధీర్ కుమార్, కే. ప్రవీణ్ కుమార్, హరీశ్వర్ రెడ్డి , కిట్టు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రతా ప్రమాణాలను ప్రతి ఒక్కరు పాటించాలి

**-రాజేంద్రనగర్ కోర్టు అదనపు సెషన్స్ జడ్జి ఆంజనేయులు**

**- రాజేంద్రనగర్ కోర్టు ముందు జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు**

**- పాల్గొన్న అదనపు సెషన్స్ జడ్జి ఆంజనేయులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది**




**రాజేంద్రనగర్, జనవరి 07 (ప్రజా జ్యోతి)** రోడ్డు భద్రత ప్రమాణాలు ప్రతి ఒక్కరు పాటించాలని రాజేంద్రనగర్ కోర్టు సెషన్స్ జడ్జి ఆంజనేయులు అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా బుధవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ కోర్టు భవనముల సముదాయంలో జరిగాయి ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ కోర్టు సెషన్స్ జడ్జి ఆంజనేయులు పాల్గొని మాట్లాడారు. ద్విచక్ర వాహనాలు నడిపే అందరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించుకొని వెళ్లాలి, కార్లు నడిపేవారు మరియు అందులో ప్రయాణించే వారు సైతం తమతమ సీటు బెల్ట్ లను ధరించుకొనాలి అన్నారు. జీబ్రా క్రాసింగ్ ఉన్నచోట్ల తమ వాహనాలను నెమ్మదిగా నడిపించారు. మద్యము సేవించి వాహనాలను నడుపవద్దు అన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదన్నారు. అంబులెన్స్ లకు తగిన దారి ఇచ్చి వాహనాలు నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు రాధిక, నిష్కపాత్రుడు, నరేష్, రత్నకుమారి న్యాయవాదులు తలారి శ్రీ శైలం, సుధాకర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ చారి, శ్రీనివాసులు, శ్రీధర్ రెడ్డి, షరత్ కుమార్, క్రిష్ణ, సుజాత పారా లీగల్ వాలంటీర్లు సంజీవ, బాల్ రెడ్డి కోర్టు సిబ్బంది వెంకట రంగారెడ్డి, నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు జాతీయ స్థాయిలో సత్తా చాటాలి : జంపన ప్రతాప్

**16వ జూనియర్ నేషనల్ ఫిస్ట్‌బాల్‌కు బయల్దేరిన తెలంగాణ జట్లు**



**బోయిన్ పల్లి, జనవరి 7 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర జూనియర్ ఫిస్ట్‌బాల్ బాలురు, బాలికల జట్లు జనవరి 9 నుంచి 11 వరకు కర్నాటక రాష్ట్రం చిక్కబళ్లాపూర్‌లోని కేవీ క్యాంపస్‌లో జరగనున్న 16వ జూనియర్ నేషనల్ ఫిస్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొననున్నాయి. ఈ సందర్భంగా న్యూ బోయినపల్లి ప్లే గ్రౌండ్‌లో తెలంగాణ ఫిస్ట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అసోసియేషన్ చైర్మెన్ జంపన ప్రతాప్, అధ్యక్షులు స్నేహ ముఖ్య అతిథులుగా పాల్గొని క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ, రాష్ట్ర క్రీడాకారులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చి తెలంగాణకు కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని, ఈ పోటీల్లో ఛాంపియన్‌షిప్ సాధించాలని ఆకాంక్షించారు. హైదరాబాద్‌కు చెందిన క్రీడాకారుడు సిద్ధు బాలుర జట్టుకు, రబియా బాలికల జట్టుకు కెప్టెన్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫిస్ట్‌బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ వెంకటేష్, ఇరు జట్ల కోచ్‌లు లునవత్ సంతోష్, సలోని, అసిస్టెంట్ కోచ్‌లు అయేషా, నరేష్ బానోత్‌తో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు.

# మైనార్టీ యోజనకు దరఖాస్తుల ఆహ్వానం

**- ఎంపీడీఓ రాధారాణి**



**యాచారం, జనవరి 07 (ప్రజాజ్యోతి):** మైనారిటీ యోజనకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీవో రాధా రాణి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. తెలంగాణ మైనార్టీ కార్పొరేషన్ ద్వారా మైనార్టీలకు 'ఇందిరమ్మ మైనార్టీ మహిళా యోజన పథకం' ద్వారా 'రేవంతన్న కా సహర మిస్కినో కేలియే' అనే రెండు పథకాలకు దరఖాస్తులు కోరుతు న్నట్లు తెలిపారు. టీజీఓబిఎంఎంఎస్, వెబ్ పోర్టల్: టీజీఓబిఎంఎంఎస్: సిజిజి. జిఓవి. ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. దరఖాస్తులు ఈ నెల 10న ఉదయం 11: 59 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

# హయత్ నగర్ ఆర్టీసీ బస్సులో నగలు పోగొట్టుకున్న మహిళ

**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 07 (ప్రజాజ్యోతి)** నగల బ్యాగుతో ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న మహిళ వద్ద అపరిచిత వ్యక్తులు నగలను కాజేసిన సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ విద్యానగర్ కాలనీకి చెందిన లేనకంల రణమ్మ (53) అనే మహిళ హైదరాబాదులో నివసించే తన కుమారుడు అశ్విని కుమార్ ఇంటికి మంగళవారం రోజు తన వద్ద ఉన్న నాలుగు తులాల బంగారు కంకణాలు, రెండు తులాల బంగారు చైన్, రెండు బంగారు రింగులు,సుమారు తులం బరువు కలిగిన కొంత విడి బంగారం హ్యాండ్ బ్యాగు లో పెట్టుకొని తీసుకొని వచ్చింది. బుధవారం తిరిగి తన ఇంటికి వెళ్లేందుకు నగల బ్యాగు తీసుకుని ఎల్బీనగర్ లో ఆర్టీసీ బస్సు రూట్ నెంబర్ 555 ఎక్కింది. ఈ క్రమంలో ఆర్టీసీ బస్సు హయత్ నగర్ దాటి ముందుకు వెళుతున్న సమయంలో అనుమానం వచ్చి తన హ్యాండ్ బ్యాగు చూసుకోగా బ్యాగ్ జిప్ తీసి ఉండడాన్ని గమనించింది. దీంతో వెంటనే బ్యాగు లోపల వెతుకగా బంగారు నగలు కనిపించలేదు. తన బంగారు నగలు చోరీకి గురైనట్లుగా గమనించిన సదరు మహిళ హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. నగల చోరీ విషయంపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ తెలిపారు.

## నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ ల సన్మాన అభినందన కార్యక్రమం లో పాల్గొన్న

### -మత్స్యకారుల సంఘం రాష్ట్ర సెక్రటరీ పాశం నరసింహారావు





**మహేశ్వరం, జనవరి 07,(ప్రజా జ్యోతి)** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బెస్త గంగపుత్ర సంఘం నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ ల సన్మాన అభినందన కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం రాష్ట్ర సెక్రటరీ పాశం నరసింహారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 2025 గ్రామ పంచాయితి ఎన్నికలలో సర్పంచ్లుగా, ఉప సర్పంచ్లుగా వార్డు మెంబర్లు గా గెలుపొందిన బెస్త గంగ పుత్రులను ఘనంగా సన్మానించారు. ఫిషరిస్ట్ డెవలప్మెంట్ ఆఫీసర్ రిటైర్డ్స్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా – బెస్త గంగపుత్ర సంఘం చెర్క అంజయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మత్స్యకారుల సంఘం రాష్ట్ర సెక్రటరీ పాశం నరసింహారావు శాలువాతో సన్మానించి అభినందించారు. బెస్త గంగ పుత్రుల సంఘం అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు నిరంతరం కృషి చేయాలని కోరారు.

## చౌదర్పల్లి నూతన పాలకవర్గానికి ఘన సన్మానం



**తలకొండపల్లి జనవరి07 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయితీ సర్పంచ్ మేరీగా భారతమ్మ గోపాల్,ఉప సర్పంచ్ తడిసిన జ్యోతి ప్రదీప్ రెడ్డి,వార్డు సభ్యులను బుధవారం తలకొండపల్లి మండల విద్యాధికారి చాంప్లా నాయక్,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగయ్య,విజయ లక్ష్మి,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొని నూతన పాలకవర్గాన్ని పాఠశాల ఆవరణంలో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# ఖానాపూర్ నూతన పాలకవర్గానికి ఉపాధ్యాయుల సన్మానం





**తలకొండపల్లి జనవరి07 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో స్థానిక సంస్థ ఎన్నికలలో గెలుపొందిన నూతన సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులకు గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు సన్మాన కార్యక్రమంలో పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. బుధవారం పాఠశాలలలో ఉపాధ్యాయుల అధ్వర్యంలో ఖానాపూర్ నూతన పాలకవర్గంలో భాగంగా సర్పంచ్ అనిత శ్రీనివాస్,ఉప సర్పంచ్ బనావత్ గోపాల్,వార్డు సభ్యులు ప్రవీణ్ కుమార్,రాయపాటి శిరీష మల్లేష్,గట్టుపల్లి మంజుల లక్ష్మయ్య,కేతావత్ రాజు, పెరుమళ్ళ బాలరాజు, పేరుమల జంగయ్య,రఘుమా రెడ్డి, సభావత్ అంజలి అజయ్, మసభావత్ మౌనిక రాజేందర్‌ల నూతన పాలకవర్గాన్ని ఉపాధ్యాయులు శాలువా పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోఅబశ్రీశ్రీ మండల విద్యాధికారి చాంప్ల నాయక్,ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి,స్వరూప రాణి,సుదర్శన్,కృష్ణవేణి,స్వప్న,గోవర్ధన్,సాయి తేజ,శ్రీరాములు మరియు విద్యార్థులు తదితరులున్నారు.

# నకిలీ మద్యం అమ్ముతున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసిన ఎక్సైజ్‌పోలీసులు



**శేరిలింగంపల్లి,జనవరి 07 (ప్రజాజ్యోతి):** బుధవారం ఉదయం ఆరు గంటల సమయంలో నకిలీ లిక్కర్ తయారు చేసే ముఠాను పక్క సమాచారముతో మాటు వేసి నిందితులను గచ్చిబౌలిలో పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు. ఉదయం ఆరు గంటల సమయంలో పక్క సమాచారంతో గచ్చిబౌలి ఫ్లై ఓవర్ ఇందిరా నగర్ లింగంపల్లి వెళ్లే రోడ్డుపై రూట్ వాచ్ నిర్వహించారు. ఉదయం 6 గంటలకు టీఎస్ 03ఈ డబ్ల్యూ 6244 వైట్ కలర్ స్కూటర్ పైన నకిలీ లిక్కర్ ప్రాణాంతక విదేశీ మద్యం 15 గ్లెన్లివిట్ బటిలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఏ 1 దేశిని ప్రకాష్ తండ్రి ఎల్లయ్య ఆర్/ఓ పి హెచ్ బి వయస్సు 29 వృత్తి సేల్స్ రిప్రెజెంట్ భరణి బీర్ కంపెనీ, ఏ 2 గద్వాల్ భరత్ తండ్రి షెడ్రెక్ వయస్సు 32, ఆర్/ఓ పీజీ హాస్టల్ మాదాపూర్, నకిలీ మద్యం ప్రమాణ చేస్తున్న వీరిద్దరిని ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. అదేవిధంగా దేశిని ప్రకాష్‌నీ విచారించగా ఆయన ఇచ్చిన సమాచారం ప్రకారం అతను నివసిస్తున్న .పి. హెచ్. బి లో అద్దె ఇంటిని సోదా చేయగా 46 నకిలీ మద్యం బాటిల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రకాష్ కు సహకరించిన అతని సోదరిని కూడా పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం ఉదయం 10 గంటలకు కొండాపూర్ లోని మృత్యుంజయ మహంతి అను వ్యక్తి నివసించు ఇంటిని సోదా చేయగా నకిలీ ఎఫ్. ఎల్ లను తయారుచేసి అమ్ముతున్నాడు. పెద్ద పెద్ద ఈవెంట్లలో ఖరీదైన బార్లలో కాళీ సీసాలను సేకరించి వాటిలో తక్కువ ధర మద్యం చీప్ లిక్కర్ ఆఫీసర్ ఛాయిస్ వోడ్కా మద్యం ను ఖరీదైన బాటిళ్లలో నింపి అనుమానము రాకుండా సిల్ చేసి అమ్ముతున్నామని వారు తెలిపారు. ప్రకాష్ ఇచ్చిన సమాచారం తో ఒరిస్సా కు చెందిన బిక్రమ్ భాయ్ మాదాపూర్ నుండి స్కూటీపై వెళుతున్న బిక్రమ్ భాయ్ నుండి 24 వివిధ బ్రాండ్ నకిలీ మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా ప్రజలకు తెలియజేయడం ఏమనగా తక్కువ ధరకు మధ్యము వస్తుందని బయటి వ్యక్తులతో కొనరాదు అని, లైసెన్స్ ఉన్న వైన్ షాపులలోనే మద్యం తీసుకోవాలని ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. ఇట్టి దాడులలో మొత్తం ఎనిమిది లక్షల విలువ చేసిన మెటీరియల్ను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడులలో దశరథ్ డి సి హెచ్, స్రవంతి, కృష్ణప్రియ ఈ ఎస్, శ్రీనివాస్ రెడ్డి ఏ ఈ ఎస్, సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, సిబ్బంది ఫక్రుద్దీన్, మల్లేష్, గణేష్, నెహ్రూ, సురేష్ పాల్గొన్నారు.



# టీజీఎస్పీడీసీఎల్ నూతన డివిజన్ సబ్ డివిజన్ కమిటీ ఎన్నిక

### - డివిజన్ అధ్యక్షునిగా మహిపాల్, సబ్ డివిజన్ అధ్యక్షునిగా రామ్ చంద్రయ్య

**చేవెళ్ల జనవరి 07(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని సబ్ స్టేషన్ లో విద్యుత్ కార్మికుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రాష్ట్ర టిజిఎస్పీడీసీఎల్ యూనియన్ అధ్యక్షులు ప్రమోద్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కోటి గౌడ్ బి వెంకటయ్య యాదగిరి కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ 1535 ఇబ్రహీంబాగ్ డివిజన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షునిగా మహిపాల్, ఉపాధ్యక్షుడిగా కమలాకర్ జనరల్ సెక్రటరీగా సతీష్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా శివకుమార్ ట్రెజరరీగా నరేష్ సబ్ డివిజన్ చేవెళ్ల ప్రెసిడెంట్ గా రామ్ చంద్రయ్య మోకిల సబ్ డివిజన్ ప్రెసిడెంట్ గా శేఖర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు బిక్షపతి మల్లికార్జున్, రవీందర్ రెడ్డి భీమయ్య మాణిక్యం రాజశేఖర్ శేఖర్, పాండు, సతీష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రాథమిక పాఠశాలకు ఉప్పల ట్రస్ట్ ద్వారా ఫర్నిచర్ వితరణ

**తలకొండపల్లి జనవరి07 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పాఠశాలల బలోపేతంకై ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ నిరంతరం కృషి చేస్తుందని ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తెలిపారు. తలకొండపల్లి మండలంలోని పాతకోట తండా గ్రామ పంచాయతీలోని ప్రాథమిక పాఠశాలలో చదివే చిన్నారులకు గ్రామస్తుల కోరిక మేరకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ చిన్నారులు కూర్చోవడానికి బెంచీల కోసం రూ. 25వేల రూపాయల చెక్కును గ్రామ సర్పంచ్ పి. ధర్మా నాయక్,ఉప సర్పంచ్ కే. గోపి నాయక్‌లతో పాటు గ్రామ నాయకులకు బుధవారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పి. ధర్మా నాయక్,ఉప సర్పంచ్ కే. గోపి నాయక్,వార్డు సభ్యులు వి. శ్రీను నాయక్,గ్రామ యూత్ ప్రెసిడెంట్ పి. శ్రీను నాయక్,ఉమ్లు నాయక్,తావుర్య నాయక్,గోపాల్ నాయక్,దస్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# తెగిపడిన విద్యుత్తు తీగలు: ద్వారకా నగర్ ప్రజల భయాందోళన

**శేరిలింగంపల్లి,జనవరి 07 (ప్రజాజ్యోతి):** మియాపూర్ తెగిపడిన విద్యుత్తు తీగలతో
పెను ప్రమాదం తప్పింది. వివరాలలోకి వెళితే శేరిలింగంపల్లి మండల రెవెన్యూ పరిధిలోని
మదీనగూడ లో గల ద్వారకా నగర్ కాలనీలో బుధవారం సాయంత్రం అకస్మాత్తుగా
విద్యుత్ తీగలు తెగిపడడంతో స్థానిక ప్రజలు భయకంపితులయ్యారు. స్థానిక శ్రీకృష్ణ
దేవాలయం ఎదురుగా ఈ ఘటన జరగడంతో పక్కనే ఉన్న ట్రాన్స్ఫార్మర్ దగ్గర నుంచి
విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. కొంతసేపు స్థానికంగా రాకపోకలకు అంతరాయం
ఏర్పడింది. ఈ విషయం సంబంధిత అధికారులకు తెలియజేయడంతో సిబ్బంది వచ్చి మం
మ్మతులు చేపట్టారు. బుధవారం రాత్రి కొంత సేపు విద్యుత్ సరఫరా లేకపోవడంతో స్థాని
కులు ఇబ్బందికి గురయ్యారు. సుమారు రాత్రి ఏడున్నర గంటల సమయాన మరమ్మతులు
పూర్తయ్యాయి. స్థానిక విద్యుత్ శాఖ అధికారులపై విచారణ జరపాలి. స్థానికంగా ఇటీవల
వెలసిన కొత్త అపార్ట్మెంట్ లకు విచ్చలవిడిగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు మంజూరు చేస్తున్నారని
ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు సమయంలో విద్యుత్ స్తంభాలను రోడ్లపైకి జరిపి నాటుతున్నారని
ఫలితంగా వాహనాల రాకపోకలకు తీవ్రంగా ఇబ్బందికరంగా మారిందని స్థానికులు
తెలిపా రు. నిబంధనలు ఉల్లంఘిస్తూ కొత్తగా వెలుస్తున్న అపార్ట్మెంట్ లకు విద్యుత్



ట్రాన్స్ఫార్మర్లను మంజూరు చేస్తున్న అధికారులపై సంబంధిత ఉన్నతాధికారులు విచారణ
జరిపి చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు.

# అధికారుల పని తీరుపై కన్నేర చేసిన మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ పార్టీకి వెన్నుపోటు పొడిచిన వారిని గుర్తించి చర్యలు**

**కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందిగా మారిన కాంగ్రెస్ ఇంటి దొంగలు**

**సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమికి ఇంటి దొంగలే కారణం**


**కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచిన ఇంటి దొంగలను తక్షణమే పార్టీ నుంచి తొలగించాలి**

**జడ్పీటీసి ఎంపిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి**

**ప్లెక్సీలు తొలగించడంలో అధికారుల నిర్లక్ష్యం**

**మాజీ జెడ్పీ చైర్మన్ అనిత హరినాద్ రెడ్డి**

**మహేశ్వరం మాజీ ఎంపీపీ రఘుమా రెడ్డి**



**మహేశ్వరం, జనవరి 07, (ప్రజా జ్యోతి)** మహేశ్వరంలో ఉన్న అధికారులు పని తీరుపై
మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నేర చేశారు. మహేశ్వరం మండల కేంద్రంలో
రఘుపతి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షులు ఎన్నిక
కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ అనిత హరినాద్ రెడ్డి, మహేశ్వరం మాజీ ఎంపీపీ
రఘుమా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహేశ్వరంతో పాటు
వివిధ గ్రామాలలో గెలవాల్సిన కాంగ్రెస్ పార్టీ సర్పంచులు ఓటమికి కారణం కాంగ్రెస్
పార్టీలో ఉన్న నాయకులే వెన్నుపోటు పొడిచారని కాంగ్రెస్ పార్టీ నమ్మిన బంటు అంటూ
నాయకులు అమ్ముడుపోయారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవేదన వ్యక్తం
చేశారు. మహేశ్వరం లో ఉన్న అధికారులు ఎవరు కాంగ్రెస్ పార్టీ నాయకుల మాట వినడం
లేదని అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీ ఆ లేక టిఆర్ఎస్ అర్థం కావడంలేదని
రఘుమారెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు అధికారులు ఎవరు అనుకూలంగా
పనిచేయడం లేదని మహేశ్వరంలో ఇష్టానుసారంగా ప్లెక్సీలు ఏర్పాటు చేశారని వాటిని
తొలగించడంలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని అధికారుల నిర్లక్ష్యన్ని
వెంటనే కలెక్టర్ తో మాట్లాడి వారిపై చర్యలు తీసుకునే విధంగా చేస్తానని రఘుమారెడ్డి
అన్నారు. కరుడుగట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కూడా సర్పంచ్ ఎన్నికలు
అమ్ముడుపోయారని అందుకే సర్పంచ్ ఎన్నికలు గెలవాల్సిన కాంగ్రెస్ పార్టీ గెలవక
టిఆర్ఎస్ పార్టీ ఇతర పార్టీ సర్పంచులు గెలిచారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.
కచ్చితంగా కాంగ్రెస్ పార్టీలో ఇంటి దొంగలు ఉన్నారని వారు ఎవరో గుర్తించి వారిని పార్టీ
నుంచి తొలగించాలని ఆయన అధిష్టానాన్ని కోరారు. ముందుగా కాంగ్రెస్ పార్టీలో ఉన్న
ఇంటి దొంగలను తొలగించి రాబోయే ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా
చాటాలని పార్టీ నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి గెలుపు కోసం ఎత్తులకు పై
ఎత్తులు వేసి కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని
రఘుమా రెడ్డి కోరారు. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం మండల అధ్యక్షుడు ఎన్నిక ఎటు
తేలేకపోవడంతో వాయిదా పడింది. ముఖ్యంగా అధ్యక్ష రేసులో చాలామంది ముందుకు
రావడంతో ఫైనల్ గా ఆరుగురు పేర్లను అధిష్టానానికి పంపించారు. మహేశ్వరం నుండి
కాకి ఈశ్వర్, కూన యాదయ్య, అమీర్పేట నుండి ఆవుల యాదయ్య, తుమ్మలూరు నుండి
మద్ది కరుణాకర్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి, ఉప్పుగడ్డ తండా నుండి రాజు నాయక్ పేర్లను కాంగ్రెస్
పార్టీ అధిష్టానానికి పంపించారు అందులో ఎవరో ఒకరు పేరు అధిష్టానం నిర్ణయిస్తుందని
అన్నారు. నిర్ణయించిన వ్యక్తికి అందరూ సహకరించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని
అన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం గ్రామ శాఖ అధ్యక్షుడు బంగారు లాజర్,
మాజీ జెడ్పీ చైర్మన్ అనిత హరినాద్ రెడ్డి,మహేశ్వరం మాజీ ఎంపీపీ రఘుమా రెడ్డి, మాన్
సాన్ పల్లి మల్లేష్ యాదవ్, ఒత్తుల రఘుపతి, కాకి ఈశ్వర్, ఆవుల యాదయ్య, మార్కెట్
కమిటీ వైస్ చైర్మన్ యాదయ్య, కర్ణాకర్ రెడ్డి , ప్రశాంత్ రెడ్డి, సర్పంచ్ రాజు నాయక్,
కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు,
ఓడిపోయిన సర్పంచులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిఖిత తల్లిదండ్రులను పరామర్శించి ధైర్యం చెబుతున్న ఈస్ట్ జోన్ డీసీపీ బాలస్వామి, అడిషనల్ డీసీపీ నరసయ్య

**హైదరాబాద్/బోయిన్ పల్లి, జనవరి 7 (ప్రజా జ్యోతి):** అమెరికాలో ఇటీవల హత్యకు
గురైన నిఖిత ఘటనపై హైదరాబాద్ పోలీసులు స్పందించారు. ఈస్ట్ జోన్ డీసీపీ
బాలస్వామి, అడిషనల్ డీసీపీ నరసయ్య తార్నాక విజయపురి కాలనీలో నివసిస్తున్న నిఖిత
తల్లిదండ్రులను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఘటనకు సంబంధించిన
వివరాలను నిఖిత తల్లిదండ్రుల నుంచి తెలుసుకుని, ఈ కష్ట సమయంలో హైదరాబాద్
పోలీసులు పూర్తిస్థాయిలో అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబానికి
న్యాయం జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. నిఖిత
కుటుంబానికి మానసిక ధైర్యం చెప్పిన పోలీసు అధికారులు, ఎలాంటి సహాయం
అవసరమైనా అందుబాటులో ఉంటామని స్పష్టం చేశారు.



# శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్,రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ సామ రవీందర్ రెడ్డి





**రాజేంద్రనగర్, జనవరి 07 (ప్రజా జ్యోతి)** నూతన సంవత్సరం సందర్భంగా
బుధవారం తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్
నారాయణ రెడ్డి లను మర్యాదపూర్వంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు
తెలిపినట్టు శంషాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కు చెందిన ఆర్థ శాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్
డాక్టర్ రవీందర్ రెడ్డి తెలిపారు.

# ప్రయాణికులకు తీపికబురు

## సంక్రాంతికి 8 ప్రత్యేక రైళ్లు

### హైదరాబాద్ఉసిర్పూర్ కాగజ్నగర్ మధ్య ప్రత్యేక రైళ్లు



**సికింద్రాబాద్/ బోయిన్ పల్లి, జనవరి 7. (ప్రజా జ్యోతి) :** సంక్రాంతి పండుగ
సందర్భంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం
తీసుకుంది. ప్రయాణికుల సౌకర్యార్థం హైదరాబాద్ ఉ సిర్పూర్ కాగజ్నగర్, హైదరాబాద్
ఉ విజయవాడ మార్గాల్లో మొత్తం 8 అదనపు ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు
ప్రకటించింది. హైదరాబాద్ నుంచి సిర్పూర్ కాగజ్నగర్కు ట్రైన్ నెంబర్ 07469ను
జనవరి 9, 10 తేదీల్లో నాలుగు ట్రిప్పులు నడపనున్నారు. అదే విధంగా సిర్పూర్
కాగజ్నగర్ నుంచి హైదరాబాద్కు ట్రైన్ నెంబర్ 07470ను జనవరి 9 మరియు 18
తేదీల్లో రెండు ట్రిప్పులు నడపనున్నారు. ఈ ప్రత్యేక రైళ్లు మార్గమధ్యంలోని పలు ప్రధాన
స్టేషన్లలో ఆగుతాయని దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. సంక్రాంతి పండుగకు
స్వగ్రామాలకు వెళ్లే ప్రయాణికులు ఈ ప్రత్యేక రైళ్ల సౌకర్యాన్ని వినియోగించుకోవ ప్రకటన
సూచించారు.

# జాతీయ రహదారి భద్రత అవగాహన కార్యక్రమం





**బోయిన్ పల్లి, జనవరి 7. (ప్రజా జ్యోతి) :** హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వి. సి. సజ్జనార్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, జాతీయ రహదారి భద్రత అవగాహన సందర్భంగా బేగంపేటలోని ఎయిర్ ఫోర్స్ స్కూల్, హైదరాబాద్‌లో బుధవారం రహదారి భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నార్త్ జోన్ ట్రాఫిక్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జి. శంకర్ రాజు పాల్గొని విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు,శ్రీ హెల్మెట్ ఉసీట్‌బెల్ట్ వినియోగం, జీబ్రా క్రాసింగ్ ప్రాముఖ్యత, అప్రాప్త వయస్సులో వాహనాలు నడపకూడదనే అంశాలు, నిర్లక్ష్య డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. సడక్ సురక్ష ఉ జీవన్ రక్ష, అనే జాతీయ నినాదాన్ని ఆయన ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ఎయిర్ ఫోర్స్ స్కూల్ యాజమాన్యం, ట్రాఫిక్ పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని సహకరించారు. విద్యార్థులు రహదారి భద్రత దూతలుగా మారి సమాజంలో అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి విద్యార్థులు, సిబ్బంది నుండి మంచి స్పందన లభించింది.

## హయత్ నగర్ రోడ్డు ప్రమాదంలో కారు ఢీకొని వ్యక్తి దుర్మరణం

**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 07 (ప్రజాజ్యోతి)** కారు డ్రైవర్ తన వాహనాన్ని నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తూ ఓ వ్యక్తి మరణానికి కారణం అయ్యాడు. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ తెలిపారు. యాదాద్రి జిల్లా రామన్నపేట మండలం తుమ్మల గూడెం గ్రామానికి చెందిన పద్మశాలి కులానికి చెందిన భానుచందర్(37) హయత్ నగర్ బస్ డిపో సమీపంలో నివసిస్తున్నాడు. బుధవారం హయత్ నగర్ పాత రోడ్డు లోని జి స్కూల్ రోడ్డు నుండి బంజారా కాలనీ వైపు తన ద్విచక్ర వాహనంపై వెళుతున్న క్రమంలో గుర్తుతెలియని కారు డ్రైవర్ వేగంగా నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తూ సదరు ద్విచక్ర వాహనదారున్ని బలంగా ఢీ కొట్టి అక్కడి నుండి పారిపోయాడు. తీవ్ర గాయాల పాలైన భానుచందర్ ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. డయల్ 100 కు కాల్ రావడంతో పెట్రోల్ మొబైల్-1 సిబ్బంది ఘటన స్థలానికి చేరుకోవడం జరిగిందన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ తెలిపారు.

## సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జనవరి 13 నుంచి కైట్ స్వీట్ ఫెస్టివల్

### జనవరి 16 నుంచి హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్



**బోయిన్‌పల్లి, జనవరి 7 (ప్రజా జ్యోతి):** తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వ ర్యంలో జనవరి 13 నుంచి 15వ తేదీ వం ˇకు అంతర్జాతీయ కైట్ ఉ స్వీట్ ఫెస్టివల్‌ను నిర్వహించనున్నట్లు రాష్ట్ర మంత్రి జూ పల్లి కృష్ణారావు తెలిపారు. ఈ సంద ర్భ ంగా ఫెస్టివల్ ఏర్పాట్లపై మంత్రి సమీక్ష సమావేశం నిర్వహిం చారు . సికి ంద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో కైట్ ఫెస్టివల్‌కు అవసరమైన అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. దేశ విదేశాల నుంచి కైట్ కళాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించనున్నారని పేర్కొన్నారు. అలాగే సందర్శకులకు వివిధ రకాల సంప్రదాయ తీపి వంటకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయని అన్నారు. అదేవిధంగా జనవరి 16 నుంచి 18వ తేదీ వరకు అంతర్జాతీయ బెలూన్లతో హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్‌ను కూడా నిర్వహించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమాలు రాష్ట్ర పర్యాటకానికి మరింత ఊతమివ్వడంతో పాటు ప్రజలకు వినోదాన్ని అందించనున్నాయని తెలిపారు.

# తెలుగు భాషలో ఛార్జ్ షీట్ హెడ్ కానిస్టేబుల్ స్వరూప





**శేరిలింగంపల్లి, జనవరి 07 (ప్రజాజ్యోతి):** సాధారణంగా ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగే అధికార ప్రత్యుత్తరాలు అన్నీ ఇంగ్లీష్ లో జరగడం పరిపాటి. అటు గ్రామాల్లో ఇటు నగరంలో ఆంగ్ల భాష మీద పట్టులేని వాళ్లు ఇప్పటికీ అధిక సంఖ్యలో ఉన్నారు. అటువంటి వారు ప్రస్తుతం అందుబాటులో ఫోన్ ఉండటం వల్ల ఇంగ్లీషు లో ఉన్న సమాచార కాపీని ఫోటో లేదా స్కాన్ చేసి వారికి వచ్చిన భాషలోకి అనువదించుకుని చదువుకుని అర్థం చేసుకుంటారు, కానీ దుండిగల్ పోలీస్ స్టేషన్లో పని చేస్తున్న ఓ మహిళా హెడ్ కానిస్టేబుల్ అధికారి మాతృభాష తెలుగులో తన దర్యాప్తును సాగించి స్థానికంగా చలామణిలో ఉన్న తెలుగు భాషలో అభియోగపత్రం దాఖలు చేయడం ద్వారా పోలీస్ శాఖలో ఒక కొత్త ఒరవడికి నాంది పలికినట్లు అయింది. ఇలా ప్రజల మాతృభాషలో కార్యాలయ విధులు సాధారణంగా ఉత్తర భారతదేశంలో జరగడం మనం చూస్తుంటాం. కానీ దుండిగల్ కి చెందిన హెడ్ కానిస్టేబుల్ స్వరూప ఉన్నతాధికారుల ప్రోత్సాహంతో 2025 సంవత్సరంలో తనకు కేటాయించిన ఓ రెండు కేసుల్లో పూర్తిగా తెలుగులో అభియోగపత్రం కోర్టుకు దాఖలు చేసింది. అందులో మొదటిది బౌరంపేట్ కు చెందిన వెంకటేష్ అనే వ్యక్తి తన కిరాణా డబ్బాలో అక్రమంగా మద్యం నిల్వలు కలిగి అమ్మకాలు జరుపుతున్న క్రమంలో దుండిగల్ పోలీసులు అతనిని అదుపులోకి తీసుకుని మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్న కేసును ఎక్సైజ్ చట్టం ప్రకారం దర్యాప్తు పూర్తి చేసి చివరగా దాఖలు చేసే అభియోగ పత్రాలు పూర్తిగా తెలుగులో మేడ్చల్ మొదటి తరగతి మేజిస్ట్రేట్ కు సమర్పించారు. మరో కేసులో ఒక వలస కూలీ అయిన 35 సంవత్సరాల మహిళ తన కుమార్తె అయిన 4 సం. ల చిన్న పాపతో పాటు అర్ధరాత్రి సమయంలో ఆకస్మాత్తుగా ఎవరికీ కనిపించకుండా పోయిన సందర్భంలో తన భార్య, కూతురి ఆచూకీ కనుగొనమని తన భర్త ద్వారా అందిన పిర్యాదులో వేగంగా స్పందించి కేసును ఛేదించి మహిళను, పాపను వారి కుటుంబ సభ్యులకు అప్పగించిన నేపథ్యంలో తన దర్యాప్తు తుది నివేదికను ఏసీపీ మేడ్చల్ శంకర్ రెడ్డి కి సమర్పించారు. ఈ విధంగా ప్రజలకు సులువుగా అర్థమయ్యే విధంగా తెలంగాణ రాష్ట్ర అధికార భాషల్లో ఒకటి అయిన తెలుగులో దర్యాప్తును పూర్తి చేయడం ద్వారా మహిళా హెడ్ కానిస్టేబుల్ స్వరూప ఉన్నతాధికారుల ప్రశంసలు పొందడమే గాక ఇటీవల తెలంగాణ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్, బంజారా హిల్స్ లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి, ఐపీఎస్., సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ ఐపీఎస్., సమక్షంలో 50 మంది పోలీస్ సిబ్బందికి ప్రశంసలు అందుకున్న సైబర్ యోధుల్లో ఒకరిగా నిలువడం గమనార్హం.

# రైతులు వ్యవసాయంలో మరింత లాభసాటి పొందాలి

- రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి
- కూరగాయల క్లస్టర్ లో రైతులకు పరికరాల పంపిణీ
- రైతు బజార్ ఏర్పాటుతో దళారీ వ్యవస్థ నియంత్రణ
- సేంద్రియ ఎరువులతో వ్యవసాయాన్ని మరింత విస్తరించాలి



**యాచారం, జనవరి 07 (ప్రజాజ్యోతి):** రైతులు తమ వ్యవసాయంలో అన్ని విధాల మరింత లాభసాటి పొందేలా నిరంతరం కృషి చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి అన్నారు. వ్యవసాయ, ఉద్యాన శాఖ సమన్వయంతో తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షమ కమిషన్ ఆధ్వర్యంలో వర్షాధార ప్రాంత అభివృద్ధి, రాష్ట్రీయ కృషి వికాస్ యోజనలో భాగంగా బుధవారం యాచారం రైతు వేదిక వద్ద ప్రత్యేక కూరగాయల క్లస్టర్ లో పైలెట్ ప్రాజెక్టు ద్వారా చౌదర్పల్లి, గడ్డమల్లయ్యగూడ, మొండిగౌరెల్లికి చెందిన 169 మంది రైతులకు ప్లాస్టిక్ క్రేట్స్, వర్మీబెడ్స్, తేనెటీగల బాక్సులను కోదండ రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం కోదండ రెడ్డి మాట్లాడారు. రైతులు కూరగాయల సాగును విస్తరిస్తూనే తేనెటీగల పెంపకాన్ని పెంచాలన్నారు. ఆరోగ్యకరమైన పంట దిగుబడులు పెంచడం కోసం రైతులు పంటల సాగులో సేంద్రీయ ఎరువులకు ప్రాధాన్యతనిస్తూనే సేంద్రీయ వ్యవసాయాన్ని మరింత విస్తరించాలని అన్నారు. ప్రధానంగా దళారీ వ్యవస్థను నియంత్రించేందుకు రైతులకు ఉపయుక్తంగా ఉండేలా మండలంలో రైతు బజార్ ఏర్పాటుకు సన్నద్ధం చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మెంబర్ సెక్రటరీ, కమిషన్ సభ్యులు గోపాల్, జిల్లా వ్యవసాయ అధికారి ఉష, జిల్లా ఉద్యాన శాఖ పట్టు పరిశ్రమ శాఖ అధికారి సురేష్, ఏడిఏ సుజాత, ఉద్యానవన శాఖ అధికారిని నవీన, ఎంఏఓ రవినాథ్, ఇతర అధికారులతో పాటు రైతులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటుదాం

## ఎంసీపల్లి లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవంలో డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్

**శామీర్ పేట్, జనవరి 07,(ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ పార్టీని క్షత్రస్థాయిలోమరింత బలోపేతం చేసే దిశగా మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటే విదంగా ప్రతి ఒక్క కార్యకర్తకృషి చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. బుధవారం మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మున్సిపాలిటీలో పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. తొలుత మూడుచింతలపల్లి చౌరస్తా లోని వీరారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి,పార్టీ కార్యాలయం వద్ద ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంతర్గత విభేదాలకు తావివ్వకుండా పార్టీ బలోపేతం దిశగా ముందుకుసాగాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మున్సిపాలిటీలు అభివృద్ధి జరుగుతాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మున్సిపాలిటీల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. మూడుచింతలపల్లి మున్సిపల్ ఎన్నికల్లో 24వార్డులలో కాంగ్రెస్ జెండా ఎగరవేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రతి కార్యకర్తకు అన్ని విధాలాఅండగా ఉంటూ సమస్యలను తెలుసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, జిల్లా వజీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మైపాల్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మల పల్లి నర్సింహా యాదవ్, ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షుడు వేణు గోపాల్ రెడ్డి, బీ బ్లాక్ అధ్యక్షుడు మహేష్ గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ లు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# బాచుపల్లి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే నా లక్ష్యం

-గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తా
-గ్రామ ప్రజలకు అండగా ఉంటూ గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం
-సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజలకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన
-బాచుపల్లి గ్రామ సర్పంచ్ కొంతం సబితా యోగేందర్ రెడ్డి



**మహేశ్వరం, జనవరి 07, (ప్రజా జ్యోతి)** బాచుపల్లి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అని బాచుపల్లి గ్రామ సర్పంచ్ కొంతం సబితా యోగేందర్ రెడ్డి అన్నారు. కందుకూరు మండలం బాచుపల్లి గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతానని బాచుపల్లి గ్రామ సర్పంచ్ కొంతం సబితా యుగేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బాచుపల్లి గ్రామ సర్పంచ్ సబితా యుగేందర్ రెడ్డి మాట్లాడుతూ నూతన సర్పంచిగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత గ్రామంలో మైసమ్మ గుడికి రోడ్ వేయించడం జరిగిందని కందుకూరు నుండి బాచుపల్లి రోడ్ కూడా వేయించడం జరిగిందని అన్నారు .అదేవిధంగా గ్రామంలో డ్రైనేజ్, సిసి రోడ్లు, లైట్లు, వాటర్, విద్యుత్ సమస్యలు ఉంటే వెంటనే నేను మా ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్ అందరం కలిసి సమస్యను పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ప్రజలు ఏ సమస్యతో నా వద్దకు వచ్చిన వెంటనే పరిష్కారం చేసి చూపిస్తానని అన్నారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. గ్రామంలో నిరుపేదలకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ సహకారాన్ని అందిస్తానని అలాగే ఆర్థిక సహాయం చేస్తానని అన్నారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానని. సమస్యలపై ప్రత్యేక అధికారులతో చర్చిస్తామని గ్రామంలో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటామని అన్నారు. గ్రామంలో ప్రజా

# తాలూకా స్థాయి ఉప్పల ట్రస్ట్ క్రికెట్ టోర్నీ ప్రారంభం



## -టోర్నమెంట్‌ను ప్రారంబించిన ఉప్పల ట్రస్ట్ డైరెక్టర్లు డా.అఖిల్,డా.అనిల్‌లు

**తలకొండపల్లి జనవరి07 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల కేంద్రములో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ జన్మదినం పురస్కరించుకొని ఉప్పల వెంకటేష్ ప్రీమియర్ లీగ్ తాలూకా సాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఏర్పాటు చేశారు. ఈ తాలూకా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్లు డాక్టర్ ఉప్పల అఖిల్,డాక్టర్ అనిల్‌లు స్థానిక సర్పంచ్ కట్టిల శేఖర్ యాదవ్ మరియు నాయకులతో కలిసి బుధవారం తాలూకా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంబించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు,నిర్వహకులు మాట్లాడుతూ ఈ తాలూకా స్థాయి టోర్నమెంట్‌లో కల్వకుర్తి నియోజకవర్గంలోని పలు గ్రామీన ప్రాంతాల నుండి దాదాపు 75నుండి 80 టీమలు పాల్గొంటాయనీ తెలిపారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ 7 రోజులపాటు నిర్వహించి ఇఅబశ్రీశ్రీ నెల 14న తలకొండపల్లి మాజీ జెడ్పీటీసీ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ జన్మదినం సందర్భంగా టోర్నమెంట్‌లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.బుధవారం పది క్రికెట్ జట్లు పాల్గొని పోటిలలో నిలవగా అయిదు జట్లు విజయం సాదించాయి.విజయం సాధించిన టీమ్‌లలో మంగళపల్లి,హర్యానాయక్ తాండ,తర్నికల్ తండా,వెల్దండ చౌదర్ పల్లి,తలకొండపల్లి.ఏం టీంలు విజయం సాధించాయి.విజయం సాధించిన క్రికెట్ టోర్నమెంట్‌లో మ్యాన్ అఫ్ దా మాచ్ విజేతలుగా విగ్నేష్,కృష్ణ,అరుణ్,మల్లేష్,వినోద్‌లకు షీల్డ్‌లను ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు,నాయకులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్లు డాక్టర్.అఖిల్,డాక్టర్.అనిల్,తలకొండపల్లి సర్పంచ్ కట్టిల శేఖర్ యాదవ్,మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ,మాజీ ఎంపీపీ లక్ష్మదేవి రఘురాములు,గ్రామ ఉప సర్పంచ్ నూకం కోటేశ్వర్,మాజీ సర్పంచ్ లలితజ్యోతయ్య వార్డు సభ్యులు కుమార్,వెంకటేష్ నాయకులు నరసింహ,రవి,బాలరాజ్ నాయకులు,యువకులు తదితరులున్నారు.



# బాచుపల్లి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే నా లక్ష్యం

-గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తా
-గ్రామ ప్రజలకు అండగా ఉంటూ గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం
- సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజలకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన
-బాచుపల్లి గ్రామ సర్పంచ్ కొంతం సబితా యోగేందర్ రెడ్డి

**మహేశ్వరం, జనవరి 07, (ప్రజా జ్యోతి)** బాచుపల్లి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అని బాచుపల్లి గ్రామ సర్పంచ్ కొంతం సబితా యోగేందర్ రెడ్డి అన్నారు. కందుకూరు మండలం బాచుపల్లి గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతానని బాచుపల్లి గ్రామ సర్పంచ్ కొంతం సబితా యుగేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బాచుపల్లి గ్రామ సర్పంచ్ సబితా యుగేందర్ రెడ్డి మాట్లాడుతూ నూతన సర్పంచిగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత గ్రామంలో మైసమ్మ గుడికి రోడ్ వేయించడం జరిగిందని కందుకూరు నుండి బాచుపల్లి రోడ్ కూడా వేయించడం జరిగిందని అన్నారు .అదేవిధంగా గ్రామంలో డ్రైనేజ్, సిసి రోడ్లు, లైట్లు, వాటర్, విద్యుత్ సమస్యలు ఉంటే వెంటనే నేను మా ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్ అందరం కలిసి సమస్యను పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ప్రజలు ఏ సమస్యతో నా వద్దకు వచ్చిన వెంటనే పరిష్కారం చేసి చూపిస్తానని అన్నారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. గ్రామంలో నిరుపేదలకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ సహకారాన్ని అందిస్తానని అలాగే ఆర్థిక సహాయం చేస్తానని అన్నారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానని. సమస్యలపై ప్రత్యేక అధికారులతో చర్చిస్తామని గ్రామంలో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటామని అన్నారు. గ్రామంలో ప్రజా సంక్షమ అభివృద్ధి చేయడమై నా లక్ష్యం అని సర్పంచ్ కొంతం సబితా యుగేందర్ రెడ్డి అన్నారు. గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలను పరిష్కారం చేయడం కోసం కృషి చేస్తానని అన్నారు. ప్రజలకు అండగా ఉంటూ ప్రజాలకు సేవ చేయడమే నా లక్ష్యం అని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిష్కారం చేస్తూ ప్రజా సంక్షమ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని సర్పంచ్ అన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా నా దృష్టికి తీసుకురావాలని వెంటనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సర్పంచి తెలిపారు. గ్రామ ప్రజలు పెద్దల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని సర్పంచ్ సబితా యుగంధర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చెవులపల్లి కృష్ణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోండి



**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 07 (ప్రజాజ్యోతి)** ఇందిరమ్మ మైనారిటీ మహిళ యువజన పథకాన్ని ఫకీర్, దూదేకుల కులాలవారు సద్వినియోగం చేసుకోవాలని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్ పిలుపునిచ్చారు. ఈ పథకం కింద 50 వేల రూపాయల వరకు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందుతుందన్నారు. ఈ పథకానికి అర్హత పొందేందుకు మీ సేవలో తగిన ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

# తిరుమలలో వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి

**పరిగి, జనవరి 07 (ప్రజాజ్యోతి):** పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజల సంక్షమం, పరిగి నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రార్థించాం^.దర్శనానంతరం ఆలయ వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ స్వామివారి కృపతో ప్రజలందరికీ ఆరోగ్యం, శాంతి, సుభిక్షత కలగాలని ఆకాంక్షంచారు.

# మహేశ్వరం కాంగ్రెస్ పార్టీని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం

**-నా ప్రాణం ఉన్నంత వరకు కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతా**
**గత 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసమే కృషి చేశా**
**మహేశ్వరంలో కాంగ్రెస్ పార్టీ ఓటమి పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన కరుడుగట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు టైగర్ నరసింహ**
**ఎపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలి**



**మహేశ్వరం, జనవరి 07,(ప్రజా జ్యోతి)**మహేశ్వరం కాంగ్రెస్ పార్టీని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అని కరుడుగట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు టైగర్ నరసింహ అన్నారు. మహేశ్వరం మండలం గోల్లూరు గ్రామానికి చెందిన కరుడుగట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు టైగర్ నరసింహ మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని పార్టీలోనే కొనసాగుతున్నాను నా ఊపిరి ఉన్నంత వరకు కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానని టైగర్ నరసింహా అన్నారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో మహేశ్వరం తోపాటు ఇతర గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఓటమి పట్ల ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఓటమికి ఇంటి దొంగలే కారణమని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే నా ఇంటి పార్టీ నమ్మకం విశ్వాసం ఆ పార్టీలను మోసం చేసిన వారిని వెంటనే పార్టీ నుంచి తొలగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాబోయే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని అందుకోసం పార్టీ గెలుపు కోసం నిరంతరం కృషి చేస్తానని టైగర్ నరసింహ అన్నారు. పార్టీ గెలుపు కోసం ఎన్నో ఏళ్లుగా నా రక్తాన్ని చిందించానని నా శ్వాస నిశ్వాస కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పార్టీ నాయకులు కార్యకర్తలకు తో కలిసి పని చేస్తానని టైగర్ నరసింహా అన్నారు. ఇక నుండి ఏ ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడాలని టైగర్ నరసింహా ఆకాంక్షంచారు.

# మాణిక్యమ్మ గూడ గ్రామంలో వాటర్ సమస్య లేకుండా కృషి చేస్తా

**-నూతన బోరు వేయించి నూతన మోటర్ ఫిట్టింగ్ చేయించిన**
**-మాణిక్యమ్మగూడ గ్రామ సర్పంచ్ జెన్నపల్లి పద్మ కృష్ణ - డిప్యూటీ సర్పంచ్ దేవరంపల్లి దయాకర్ రెడ్డి**



**మహేశ్వరం, జనవరి 07,(ప్రజా జ్యోతి)** మాణిక్యమ్మగూడ గ్రామాన్ని అని రంగాలలో అభివృద్ధి చేస్తానని మాణిక్యమ్మగూడ గ్రామ సర్పంచ్ జెన్నపల్లి పద్మ కృష్ణ అన్నారు. మహేశ్వరం మండలం మాణిక్యమ్మ గూడ గ్రామంలో సర్పంచ్ జెన్నపల్లి పద్మ కృష్ణ, డిప్యూటీ సర్పంచ్ దేవరంపల్లి దయాకర్ రెడ్డి, వార్డు సభ్యులతో కలిసి నూతన బోరు వేయించి నూతన మోటర్ పంపులను దింపడం జరిగిందని సర్పంచ్ జెన్నపల్లి పద్మ కృష్ణ తెలిపారు. మాణిక్యమ్మ గూడ గ్రామ ప్రజలు మంచినీటి సమస్య ఉందని చెప్పిన వెంటనే మంచినీటి సమస్య తీర్చినందుకు ఆనందం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. గ్రామ ప్రజలకు మంచినీటి సమస్య తో ఇబ్బంది పడకూడదని వెంటనే సమస్యలు పరిష్కారం చేయడం జరిగిందని సర్పంచ్ తెలిపారు. గ్రామంలో ఎలాంటి సమస్యలను వెంటనే పరిష్కారం చేస్తానని గ్రామ అభివృద్ధి చేయడమైన లక్ష్యం అని సర్పంచ్ పద్మకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 19వ రాజీవ్ గాంధీ అండర్19 టీ20 ఇంటర్నేషనల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**ప్రారంభోత్సవంలో పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్**



**బోయిన్‌పల్లి, జనవరి 7 (ప్రజాజ్యోతి):** అంబర్‌పేట్‌లో క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ హైద రాబాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 19వ రాజీవ్ గాంధీ అండర్‌ఉ19 టీఉ20 ఇంటర్నేషనల్ క్రికెట్ ఛాంపియన్‌షిప్‌ఉ2026 టోర్నమెంట్‌ను బుధవారం అంబర్‌పేట్ వాట ర్ వర్క్స్ గ్రౌండ్‌లో ఘనంగా ప్రారంభించారు. జనవరి 7 నుంచి 10 వరకు జరిగే ఈ టోర్నమెంట్‌లో శ్రీలంక, మలేసియా, దుబాయ్, నేపాల్ దేశాలతో పాటు దేశంలోని 12 రాష్ట్రాల జట్లు పాల్గొంటున్నాయి. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కంటోన్మెంట్ ఎమ్మె ల్యే శ్రీగణేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మైనారిటీ సంక్షమ శాఖ మంత్రి మొహమ్మద్ అజహరుద్దీన్, హైదరాబాద్ క్రికెట్ ఫెడరేషన్ అధ్యక్షులు వి. హనుమంత రావు, అంబర్‌పేట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ రోహిన్ రెడ్డి, కార్పొరేషన్ ఛైర్మన్లు ఫహీమ్ ఖురేషి, స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనా రెడ్డి, మెట్టు సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ క్రీడాకారుల వందనం స్వీకరించి టోర్నమెంట్‌ను అధికారికంగా ప్రారంభించారు. యువ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆడుతూ దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షంచారు. అంతర్జాతీయ స్థాయిలో ఇంత భారీ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్న హైదరాబాద్ క్రికెట్ ఫెడరేషన్‌ను ఆయన అభినందించారు.



# వికారాబాద్‌లో పిఎమ్ఎఫ్ఎమ్ఇ పథకంపై అవగాహన సదస్సు

**వికారాబాద్ ప్రతినిధి,జనవరి 7( ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా డీఆర్డీఏ కార్యాలయంలో ప్రధాన మంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ (పిఎంఎఫ్ఎంఈ) పథకంపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ అధికారి నవీన్ కుమార్ బసురి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం విస్తృత ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు తెలిపారు. వ్యక్తిగత యూనిట్లకు 35 శాతం సబ్సిడీతో గరిష్టంగా రూ. 10 లక్షలు, పిఎఫ్ఒలు, ఎస్ హెచ్ జి లు తోపాటు గ్రూప్ ప్రాజెక్టులకు గరిష్టంగా రూ. 3 కోట్ల వరకు రాయితీ అందుబాటులో ఉందన్నారు. యంత్రాల కొనుగోలుతో పాటు బ్రాండింగ్, ప్యాకేజింగ్, మార్కెటింగ్‌కు కూడా సహాయం ఉంటుందని వివరించారు. వ్యవసాయ, హార్టికల్చర్, పశుసంవర్ధక, మత్స్య ఉత్పత్తులకు విలువ జోడించడం ద్వారా రైతుల ఆదాయం పెరిగి స్థానికంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. జిల్లాలో ఈ పథకాన్ని విస్తృతంగా ప్రచారం చేసి ఎక్కువ మంది లబ్ధిదారులకు చేరువ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. పథకంపై ఆసక్తి ఉన్న వారు జిల్లా పరిశ్రమల కేంద్రం లేదా జిల్లా రిసోర్స్ పర్సన్ ఫణిభూషణ్‌ను (ఫోన్: 7780119648) సంప్రదించవచ్చని తెలిపారు.

# ఎన్నికల ఖర్చులు వెల్లడిస్తున్న అభ్యర్థులు



**తలకొండపల్లి జనవరి07 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలో ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులందరూ తమ ఎన్నికల ఖర్చుల వివరాలు మండల పరిషత్ కార్యాలయంలో సమర్పించాలని డిఎల్‌పీఓ సాంబిరెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని అయా గ్రామాల అభ్యర్థులు తమ ఎన్నికల ఖర్చుల వివరాలను అధికారులకు సమర్పించారు. మిగిలిన అభ్యర్థులందరూ తమ ఎన్నికల ఖర్చుల వివరాలు వెల్లడించాలని డిఎల్‌పీఓ సాంబిరెడ్డి అన్నారు.

# మండల విద్యాధికారి ఆకస్మిక తనిఖీ



**దోమ జనవరి 07 ( ప్రజా జ్యోతి ) :** ప్రతి విద్యార్థి కి ఆంగ్ల భాష లో పరిజ్ఞానం అవసరం అని మండల విద్యాధికారి వెంకట్ అన్నారు. బుధవారం నాడు మ ండల పరిధిలోని పెద్దతాండ ప్రాథమిక పాఠశాల ను యంగ్ ఆరేటర్స్ క్లబ్ జిల్లా మేనేజర్ రవికుమార్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇంగ్లీష్ అనేది గ్లోబల్ భాష అని ఇంగ్లీష్ వచ్చిన వారు ప్రపంచం లో ఎక్కడైనా నెగ్గుకు రాగలరు అని తెలిపారు. యంగ్ ఆరేటర్స్ క్లబ్ జిల్లా మేనేజర్ విద్యార్థులతో ఇంగ్లీష్ లో మాట్లాడుతూ సమాధానాలు రాబట్టారు. జస్ట్ ఎ మినిట్, షో అండ్ టెల్, పిక్చర్ టాక్, సంభాషణ మొదలగు అంశాలలో విద్యార్థులను పరీక్షంచి వారి ప్రతిభను మెచ్చుకున్నారు. వారికి కొన్ని మెలుకువలు సూచించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్, ఉపాధ్యాయులు కిరణ్ కుమార్, జ్యోతి పాల్గొన్నారు.

# పరిగిలో పెరుగుతున్న కుక్కల బెడద.. కుక్క కాటుకు 14 ఏళ్ల బాలుడు కి గాయాలు

**పరిగి, జనవరి 07 (ప్రజాజ్యోతి):** పరిగి పట్టణంలో కుక్కల బెడద రోజురోజుకు పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. కుక్కల నుంచి ప్రజలను కాపాడాలని ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికీ సమస్య మాత్రం అదుపులోకి రావడం లేదు. బుధవారం పరిగి మున్సిపల్ పరిధిలోని ఖాన్ కాలనీలో కుక్క కాటుకు సల్మాన్ (14) అనే బాలుడు గాయపడ్డాడు. ఈ ఘటనతో అప్రమత్తమైన 13వ వార్డు మాజీ కౌన్సిలర్ మీర్ తాహేర్ అలీ వెంటనే బాలుడిని పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. కుక్కల దాడులతో తాము తీవ్రంగా విసుగు చెందామని, పిల్లలను స్కూల్‌కు పంపాలంటేనే భయపడాల్సి వస్తోందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. "మమ్మల్ని రక్షంచే వారు ఎవరు?" అని వారు ప్రశ్నిస్తున్నారు. గతంలో కూడా కుక్కలు జనాలపై దాడి చేసిన సందర్భాల్లో కేవలం నామమాత్రంగా వాటిని పట్టుకుని వ్యాక్సిన్ చేసి మళ్లీ జనావాసాల్లో వదిలేశారని ఆరోపించారు. కుక్కల దాడులను పూర్తిగా నియంత్రించకుండా తిరిగి కాలనీల్లోకి వదలడం ఎంతవరకు సమంజసం దఅని ప్రశ్నిస్తూ, ఈ సమస్యకు



శాశ్వత పరిష్కారం చూపాలని మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులను కాలనీవాసులు కోరుతున్నారు.

# మోమిన్‌పేట్‌లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

**- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా కీలక సూచనలు**





**మోమిన్‌పేట్, జనవరి7( ప్రజా జ్యోతి):** రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా బుధవారం మోమిన్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు రోడ్డు భద్రతపై విలువైన సందేశాలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు నిర్లక్ష్యం, అజాగ్రత్త, ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనలేనని తెలిపారు. రోడ్డు మీద ప్రయాణించే ప్రతి ఒక్కరూ తమ ప్రాణ భద్రతతో పాటు కుటుంబ సభ్యుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని సూచించారు. రెండు చక్రాల వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ వినియోగం తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. అలాగే ట్రాఫిక్ సిగ్నల్స్, జీబ్రా క్రాసింగ్, వన్-వే నియమాలు, ఓవర్‌టేకింగ్ నిబంధనలను కచ్చితంగా పాటించాలన్నారు. "రోడ్డు మీద ప్రయాణించే సమయంలో మీ భద్రత మీ చేతుల్లోనే ఉంటుంది. ట్రాఫిక్ నియమాలను పాటిస్తేనే ప్రాణ రక్షణ సాధ్యం" అని ఎస్పీ పేర్కొన్నారు. విద్యార్థులు, యువత రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించుకొని, తమ కుటుంబ సభ్యులు, మిత్రులకు కూడా ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను వివరించాలని కోరారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, పోలీసుల చర్యలతో పాటు ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ వాహనదారులతో కలిసి రోడ్డు భద్రతపై సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ ద్వారా ట్రాఫిక్ నియమాల పాటింపు, రోడ్డు భద్రత ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, మోమిన్‌పేట్ సీఐ వెంకట్, ఎస్.ఐ అరవింద్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, వాహనదారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# టిఎస్ యుటిఎఫ్ దోమ మండల శాఖ నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన మండల విద్యాధికారి వెంకట్,దోమ సర్పంచ్ మాలి శివకుమార్ రెడ్డి



**దోమ జనవరి 07 ( ప్రజా జ్యోతి ) :** ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టిఎస్ యుటిఎఫ్ ) నూతన సంవత్సర క్యాలెండర్ ను బుధవారం నాడు మండల విద్యా వనరుల కేంద్రంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యలతో పాటు విద్యారంగంలో సమస్యలు పరిష్కరిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని,ప్రభుత్వ స్కూల్లో , విద్యార్థులు సంఖ్యను పెంచుటకు కృషి చేయాలని ఈ సందర్భంగా చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో దోమ సర్పంచ్ మాలి శివకుమార్ రెడ్డి,మండల డిప్యూటీ తహసిల్దార్ నర్సింలు,ఎంపీడీవో సీనియర్ అసి స్టెంట్ వెంకటయ్య మరియు ఊట్పల్లి సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి వి. మేఘ్యు,కే జంగయ్య,జిల్లా కార్యదర్శి ముత్యప్ప,మండల ఎఫ్ డబ్ల్యూ కన్వీనర్ డి రవికుమార్,మరియు జిల్లా మండల టిఎస్ యుటిఎఫ్ నాయకులు వెంకటయ్య, రాములు ,మల్లేష్ ,అనంతయ్య ,నరేందర్ ఏ రాములు,శ్రీనివాస్,రాజు,శేఖరయ్య, జలాలుద్దీన్,రాములు,సావిత్రి,స్వరూప మరియ ఎ కాంగ్రెస్ పార్టీ నాయకులు జాకటి వెంకటయ్య తదితరులు పాల్గొనారు.

# డ్రైనేజ్ సమస్యను పరిష్కరించిన శుభోదయ కాలనీ అధ్యక్షుడు గోపాల్



**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 07 (ప్రజాజ్యోతి)** హయత్ నగర్ కుంట్లూరు రోడ్డులోని శుభోదయ కాలనీ సంక్షమ సంఘం ఎన్నికల్లో తాజాగా విజయం సాధించిన దొమ్మాటి గోపాల్ తనదైన శైలిలో ముందుకు వెళ్తున్నారు. ప్రమాణ స్వీకారం చేసిన మరుసటి రోజు నుండే ఆయన శుభోదయ కాలనీలో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించారు. కాలనీలో ఎక్కడైనా సమస్య తలెత్తినట్లు తన దృష్టికి వస్తే అక్కడికి వెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం శుభోదయ కాలనీ రోడ్ నెంబర్ 1 లో డ్రైనేజ్ సమస్య తలెత్తి తీవ్రదుర్గంధం వెదజల్లుతున్నట్లు ఆయన దృష్టికి రావడంతో వెంటనే స్పందించి సంబంధిత అధికారులు,స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి తో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. దీంతో కాలనీవాసులు నూతన అధ్యక్షుడు గోపాల్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు గోపాల్ మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న సమస్యలను దశలవారీగా ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తానని తెలియజేశారు.

# పశువులకు నట్టల నివారణ మందులు వేయించాలి.

**- పశు వైద్య అధికారి గీత**



**మోమిన్ పేట్ జనవరి 7( ప్రజా జ్యోతి )** పశువులకు రోగాల భారిన పడకుండా రక్షంచుకోవాలని ప్రభుత్వం ఇస్తున్న ఉచిత నట్టల నివారణ మందు లు వేయించాలని పశువైద్య అధికారి డాక్టర్ గీత తెలిపారు బుధవారం గోవిందపూర్ గ్రామంలో పశువులకు గర్భకోశ వ్యాధి మరియు చూడి పరీక్షలు నిర్వహించడం జరిగిందని గర్భకోశం వ్యాధిగల పశువులకు మందులు ఇచ్చి చిన్న లేక దూడలకు బట్టల నివారణ మందులు తాగించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొల్ల కృష్ణవేణి గోవింద్ ఉపస ర్పంచ్ టి జి ఎల్ డి ఏ సూపర్వైజర్ కేశవులు గోపాలమిత్ర సామెల్ మౌనేశ్వర చారి , రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది

# గుడ్డిరుక్క తండాలో నీళ్ల సమస్యను తీర్చిన సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్



**కులకచర్ల, జనవరి 07 ప్రజా జ్యోతి** కుల్కచర్ల మండల పరిధిలోని లాల్ సింగ్ తండా గ్రామపంచాయతీలో గల గుడ్డిరుక్క తండాలో నీళ్ల ఇబ్బంది తో బాధపడుతున్న తాండవాసులకు గ్రామ సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్ దగ్గరుండి బోరు రిపేసింగ్ చేయించి మోటారు దింపడంతో తాండవాసుల సమస్య తీరుస్తున్నట్టు తాండవాసులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ..గ్రామ ప్రజలకు కావలసింది కనీస సౌకర్యాలలో అత్యవసరంగా నీటి సౌకర్యం చాలా ముఖ్యమైనదని తెలుపుతూ అదేవిధంగా అ సమస్య వున్న తన దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కారించడానికి కృషి చేస్తానని అన్నారు ఈ సమస్యపై స్పందించిన గ్రామ సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో ఈ యొక్క సమస్యను పరిష్కారం చేయడం జరిగిందని తాండవాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బోయిని శారద, ఉప సర్పంచ్ లావుడ్య బుజ్జి, తండావాసులు దశరథ్ నాయక్, సంతోష్ నాయక్, రవి నాయక్, హనుమంత నాయక్, వినోద్ నాయక్, మహిళలు పాల్గొన్నారు

# ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా బీఆర్ఎస్ శ్రేణులు సమన్వయంతో ముందుకు సాగాలి

## - డాక్టర్ మెతుకు ఆనంద్

**రివికారాబాద్ ప్రతినిధి, జనవరి 07(ప్రజా జ్యోతి):**

వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ధైర్యం చెప్పుతూ రాబోయే ఎన్నికల్లో విజయ మే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. గత సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేసిన కోట్‌పల్లి మండలం నాగుసన్‌పల్లి గ్రామం దేవమ్మ మల్లయ్య, మోత్కుపల్లి గ్రామం మల్లమ్మ లక్ష్మయ్య, బర్వాద్ గ్రామం జ్యోతి నర్సిములు, ఎన్నారం గ్రామం మొగులయ్యలను ఆయన కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూౌ అధైర్యపడవద్దని, రాబోయేది మన ప్రభుత్వమేనని, ప్రజల పక్షన పోరాడేందుకు ఈ అనుభవాన్ని ఒక మెట్టుగా మలుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోట్‌పల్లి మండలం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు. అదేవిధంగా వికారాబ ాద్ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు కొంపల్లి గ్రామంకు సంబంధించిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో డాక్టర్ మెతుకు ఆనంద్



పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూౌ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ ఐక్యంగా, సమన్వయంతో ముందుకు సాగుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్, మాజీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు సుభాన్ రెడ్డితో పాటు గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వెనిజుల అధ్యక్షుడిని వెంటనే విడుదల చేయాలి.

**- అమెరికా నియంత దాడుల ఆపాలి.**
**- పెండింగ్ లో ఉన్న డబుల్ బెడ్ రూంలను వెంటనే పూర్తిచేసి కార్మికులకు పేదలకు పంచాలి.**
**- ఉపాధి హామీ పేరును మార్చొద్దు.అధిక నిధులు కేటాయించాలి పెండింగ్ డబ్బులు వెంటనే విడుదల చేయాలి.**
**- మండలంలో రోడ్లు బ్రిడ్జి లు బాగు చెయ్యాలి.**
**- మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చెయ్యాలి.**
**- కార్మికులకు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి.**
**- పెండింగ్ జీతాలు ఇవ్వాలి సిపియం డిమాండ్.**

**ధారూర్ జనవరి 07( ప్రజా జ్యోతి)**

మండలం కేంద్రంలో సిపిఎం శాఖ సమావేశం బి.నర్సింలు అధ్యక్షతన బుదవారం నాడు నిర్వహించరు.జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్.జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్.సతీష్.మండల కార్యదర్శి మద్దులపల్లి సుదర్శన్ పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...వెనిజుల అధ్యక్షుడిని వెంటనే విడుదల చేయాలని అమెరికా నియంత దాడులను వెంటనే నిలిపి వేయాలని మండలంలో పెండింగ్ లో ఉన్న బ్రిడ్జిలు రోడ్లు వెంటనే బాగు చేయాలని మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని,పెండింగ్ లో ఉన్న డబుల్ బెడ్రూంలను వెంటనే పూర్తి చేసి కార్మికులకు పేదలందరికీ పంచాలని, అన్నారు.పెండింగ్ లో ఉన్న ఉపాధి డబ్బులు వెంటనే ఉపాది కూలీలకు చెల్లించాలని పెండింగ్ లో ఉన్న కార్మికుల జీతాలు వెంటనే



ఇవ్వాలని ప్రతి గ్రామంలో ప్రజలందరికీ ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని రైతులకు ఎరువులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.కల్తీ విత్తనాలు అరికట్టాలని గ్రామాల్లో మద్యం ఏరులై పారుతు పచ్చటి కుటుంబాలలో చిచ్చు పెడుతుందని ప్రభుత్వం అక్రమ మధ్యాన్ని అరికట్టాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో ఉన్న బస్టాండ్ ను బాగు చేయాలని.చుట్టు కంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలనీ అక్రమ ఇసుక తవ్వకాలు అరికట్టాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు.పెండింగ్ లో ఉన్న పంచాయతీ బిల్లులు వెంటనే విడుదల చేయాలనీ ప్రభుత్వాని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు సతీష్.కార్యకర్తలు నర్సింలు.అనంతయ్య.బాలయ్య.మోతిలాల్ లక్ష్మణ్.వెంకట్.గోపాల్.తదితరులు పాల్గొన్నారు.

# కుక్కింద ఉన్నత పాఠశాలలో నమూనా ఎన్నికలు.

**ధారూర్ జనవరి 07(ప్రజా జ్యోతి)**

మండల పరిధిలోని కుక్కింద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నాడు 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించి ఎన్నికలపై అవగాహణ కల్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేవీ చంద్రశేఖర్.విద్యార్థులకు ఓటు హక్కు ప్రాధాన్యత తెలియజేస్తూ ప్రజాస్వామ్యంలో ప్రజా ప్రతినిధులను ఎన్నుకునే విధానాన్ని విద్యార్థులకు ప్రాక్టికల్ గా చేయించడం జరిగింది.పాఠశాలలో నిర్వహించిన మాక్ పోలింగ్ లో విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు.మొత్తం 193 మంది విద్యార్థులకు గాను 169 మంది విద్యార్థులు తమ ఓటు హక్కును నియోగించుకున్నారు.ప్రతి తరగతికి ఒక లీడర్ ను మరియు పాఠశాలకు ఒక లీడర్ ను రహస్య బ్యాలట్ విధానంలో ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేవీ చంద్రశేఖర్.ఉపాధ్యాయులు ఉదయ్ కుమార్.రవీందర్ రెడ్డి.గుణవంత్ రెడ్డి.జగదీశ్వర్.సంతోష్.శివప్రసాద్.మల్లికార్జున.నర్సింలు.రవి.రాజశేఖర్ రాజేందర్.యాకంతం.సుజాత మరియు వెంకటేష్ విద్యార్థులు పాల్గొన్నారు.



### విద్యార్థుల సామర్థ్యాలను మెరుగుపరుచేందుకు

# ఉపాధ్యాయులు కృషి చెయ్యాలి

### ఎంపిడిఓ గ్యామా నాయక్



**దోమ జనవరి 07 ( ప్రజా జ్యోతి ) :** దోమ ఎంపిడిఓ గ్యామ నాయక్ బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కిష్టాపూర్ ను సందర్శించడం జరిగింది .ఎల్ఐపి లో భాగంగా 6,7,8, తరగతి విద్యార్థులను పరీక్షించి వారి యొక్క సామర్థ్యాలను మెరుగుపరిచే విధంగా కృషి చేయాలని తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.అదేవిధంగా పాఠశాలలో నిర్వహించవలసిన అన్ని కార్యక్రమాలను పూర్తిస్థాయిలో నిర్వహించి,పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని సూచించడం జరిగింది.అన్ని పరీక్ష ఫలితాలు ఆన్లైన్ చేయాలన్నారు.అలాగే పాఠశాలలో మధ్యాహ్నం భోజనం ను మెనూ ప్రకారం ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం లాల్య నాయక్ పాఠశాల ఉపాధ్యాయుల బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ సభ్యుల శుభాకాంక్షలు

### కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్‌కు ఘన సన్మానం

బోయిన్‌పల్లి , జనవరి 7 (ప్రజాజ్యోతి): ఆర్యవైశ్య సంఘం బోయిన్‌పల్లి నూతన కమిటీ సభ్యులు నూతన సంవత్సరం సందర్భంగా ఓల్డ్ బోయిన్‌పల్లి 119 డివిజన్ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ను బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి నూతన సంవత్సరం శుభాకాం క్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం బోయిన్‌పల్లి నూతన కమిటీ అధ్యక్షులు గందే గౌరీ శంకర్ గుప్తాను కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ శాలువాతో సత్కరించారు. సంఘం చేపడుతున్న సామాజిక కార్యక్రమాలను ఆయ న అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా సమాజ హిత కార్యక్రమాలకు తన పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు సివిఎన్ గుప్తా, ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శ్యాంసుందర్ గుప్తా, కోశాధికారి బొమ్మ శ్రీనివాస్ గుప్తా, కమిటీ సభ్యులు అశోక్ గుప్తా, నాగిశెట్టి గుప్తా, రామకృష్ణ గుప్తా, శ్రీనివాస్ గుప్తా, ఎలకంటి సత్యమూర్తి గుప్తా, పూర్ణచందర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు



**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 07(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా కోట్‌పల్లి మండలం నాగుసన్‌పల్లి గ్రామానికి చెందిన మహిపాల్ రెడ్డి, కమాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నరసింహ రెడ్డి, అంజయ్య తదితరులతో పాటు మరో 50 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సమక్షంలో వీరు బీఆర్ఎస్‌లో చేరగా, ఆయన వారికి గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కోట్‌పల్లి మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.